

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# మంత్రి పయ్యావులని కలిసిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను మంగళవారం విజయవాడ నగరంలో ఉన్న అతిథి గృహంలో శాసనమండలి సభ్యుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీడీపీ నెల్లూరు జిల్లా మాజీ అధ్యక్షుడు బీద రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్ర కేశవ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. మంత్రి పయ్యావుల కేశవ్‌కే ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో సహకరించినందుకు బీద రవిచంద్ర ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- రైతుల ఖాతాలకు రూ.96.61 కోట్లు నగదు జమ
- జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 25, ప్రభాతవార్త:** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 3 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 96.61 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసి తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే మద్దతు ధర లభించడం తో పాటు రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరపొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

## ఆర్‌సి పాలెంలో అక్రమ లేఅవుట్‌ను తొలగించిన ఎంపిడిఓ



**కావలి, మార్చి25 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆర్‌సి పాలెంలో అక్రమ లేఅవుట్లపై కావలి ఎంపిడిఓ శ్రీదేవి సిబ్బందితో మంగళవారం ఆకస్మికదాడులు నిర్వహించి లేఅవుట్‌ను ధ్వంసం చేశారు. జెసిబితో హద్దురాళ్లు తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్‌సి పాలెంలో 198/2 సర్వే నెంబరులో 3.60 ఎకరాల్లో లేఅవుట్‌ను ఏర్పాటుచేశారన్నారు. ఈ లేఅవుట్ నిర్మాణంలో శివాయిభూమి ఆక్రమించారని, నోటీసులుకూడా ఇచ్చినా సమాధానం రాలేదన్నారు. ఈ అక్రమలేఅవుట్‌లోని ప్లాట్లు కొనవద్దని తెలిపారు. శివాయిభూములు స్వాధీనం చేసుకున్నామన్నారు. అందుచేత ఈ లేఅవుట్‌లోని ప్లాట్ల హద్దురాళ్లను తొలగించడం జరిగిందన్నారు. కావలి రూరల్ మండలంలో ప్రభుత్వానికి చెందిన భూమి, స్మశానవాటికలు, కాలువలు కబ్జాచేస్తే కఠినచర్యలు గైకొనడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీదేవి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఈ దాడుల్లో ఎంపిడిఓతో పాటు పంచాయితీ కార్యదర్శి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కోవూరు మండలంలో 6000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



**కోవూరు మార్చి 24 ప్రభాతవార్త** కోవూరు మండలం లోని11 ధాన్యం కొనుంగోలు కేంద్రాల ద్వారా మంగళవారం నాటికి 6 వేల మెంట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలోని 510 మంది రైతుల నుంచి ప్రభుత్వం ఆదేశించిన గిట్టుబాంటు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఇప్పటివరకు కోవూరు మండలంలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 1.5 లక్షల గోతాలు కూడా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. కోవూరు మండలంలో సీఎంఆర్ కింద బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన రైస్ మిల్లులకు ఈ ధాన్యాన్ని సకాలంలో అక్కడికి తరలించేలా తగు చర్యలు కూండా తీసుకోవడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రైస్ మిల్లులకు రైతులు ధాన్యం తోలిన 6 గంటలలోగా ధాన్యాన్ని అన్లోండింగ్ చేసేలా తగు చర్యలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు

# కంపుకంపుగా కోడూరు పంచాయతీ



**తోటపల్లిగూడూరు, మార్చి 25, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం లోని కోడూరు పంచాయతీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం తో నిండిపోయి కంపు కొడుతుందని స్థానికులు వాపోతున్నారు. కోడూరు పంచాయతీ విభజించబడి ఉంది. అయితే పంచాయతీ అధికారులు కనీసం చెత్త ఎత్తే ప్రయత్నం కూడా చేయడం లేదు. పంచాయతీ మొత్తం చెత్తాచెదారంతో నిండిపోయి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోయి నీళ్లు పోక దోమలు విపరీతమైపోయి ప్రజలు జబ్బుల భారిన పడుతున్నారు. ఆ విషయం తెలిసినా పంచాయతీ అధికారులలో ఏ మాత్రం చలనం కనిపించడం లేదని పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా బిట్టు ప్రాంతంలో అయితే రోడ్డుపనే పేద దిబ్బలు చెత్త నిల్వ ఉండడంతో నిత్యం కోడూరు నుంచి తోటపల్లిగూడూరుకి వెళ్లే వాహనదారులైతే పలు ఇబ్బందులకు గురవుతూ ముక్కులు మూసుకొని ప్రయాణం సాగిస్తున్నారు. పాదచారులు పరిస్థితి మరి ఘోరంగా తయారైంది. ముక్కులకు గుడ్డ పెట్టుకుని పాదచార్లు పోవాల్సిన పరిస్థితి ఉంది. పంచాయతీ అధికారులు పర్యవేక్షణ కరువైపోయిందని వారు ఎప్పుడూ గ్రామాలలో తిరిగే పరిస్థితి లేకుండాప ఓయిందని కోడూరు పంచాయతీ గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయక నీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండి దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయి. ఈ దోమల వల్ల విష జ్వరాల భారిన పడుతున్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న పట్టించుకునే అధికారిక కరువైపోయాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కనీసం ఇళ్ల మధ్యలో రోడ్డు మీద పేడ దిబ్బలు వేస్తున్న వాటిని నివారించి ప్రజల ఆరోగ్యాలపై దృష్టి సారించాల్సిన అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. రోడ్లపైకి రావాలంటే వీధులన్ని కంపు కొడుతున్నాయని సాయంత్రం అయితే దోమల బెడదకు తలుపులు తీయాలంటేనే భయమేస్తుందని ఈ విషయాలపై పంచాయతీ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ఉన్నతాధికారులైన మా కోడూరు పంచాయతీపై దృష్టి సారించాలని పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

## కండలేరులో49.505 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), మార్చి25, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 49.505 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1160 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 30 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కుల చోప్పున మొత్తం 980 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

# జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్చారా.. ?

**నెల్లూరు రూరల్, మార్చి 25, ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్చిందా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పోషకాహార లక్ష్యాల సాధనలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్పు ఎంత వరకు సహాయపడుతుందని ప్రశ్నించారు. సాంప్రదాయ రకాల పంటలు, తృణధాన్యాలు, మినుములలో విత్తన లభ్యతను పెంపొందించడంలో ఈ పథకం ఎంతవరకు సహాయపడుతున్నాయో తెలియజేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 202425లో జాతీయ ఆహార భద్రతా మిషన్, పేరును జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్‌గా మార్చారన్నారు. వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ దేశంలో పప్పుధాన్యాలు, పోషకాహార ధాన్యాలు, వరిధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ఎన్‌ఎఫ్ఎస్ఎన్ఎంని అమలు చేస్తోందన్నారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద, పంటల ఉత్పత్తి, రక్షణ, సాంకేతికతలు, పంటల విధానం ఆధారిత ప్రదర్శనలు, కొత్తగా విడుదల చేసిన రకాలు, హైబ్రిడ్‌ల ధృవీకృత విత్తనాల ఉత్పత్తి పంపిణీ, సమీకృత పోషకాలు తెగుళ్ల నిర్వహణ పద్ధతులు, పంటల సీజన్‌లో శిక్షణల ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంపొందించడం మొదలైన వాటిపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రైతులకు ప్రోత్సాహకాలు అందించబడతాయని వివరించారు. అలాగే ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద రాష్ట్రాల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యాల కోసం భారత ప్రభుత్వం సౌలభ్యాన్ని అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి మంజూరు కమిటీ ఆమోదంతో రాష్ట్రాలు పిఎం - ఆర్‌కెవివై కింద తృణధాన్యాలు, మినుము(శ్రీ అన్న స్కీం) సాగును ప్రోత్సహించవచ్చని చెప్పారు.



# రెడ్‌క్రాస్ సేవలను బాగా విస్తృతపరచాలి

- కావలి ఆర్‌డిఓ వంశీకృష్ణ



**కావలి, మార్చి25 ప్రభాతవార్త** రెడ్‌క్రాస్ సేవలను బాగా విస్తృతపరచాలని, అందుకు నూతన పాలకమండలి కృషిచేయాలని కావలి ఆర్డీఓ, రెడ్‌క్రాస్ కావలిశాఖ అధ్యక్షులు ఎం.సన్నివంశికృష్ణ పిలుపునిచ్చారు. కావలి రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గంచే ఆర్డీఓ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెడ్‌క్రాస్ నియమ నిబంధనలమేరకు రాజకీయాలకు అతీతంగా రెడ్‌క్రాస్ ప్రాథమికసూత్రాలకు కట్టుబడి ఉండేవారితో నూతన కమిటిని నియమించడం జరిగిందన్నారు. గత 25 సంవత్సరాలుగా కావలి రెడ్‌క్రాస్ అభివృద్ధికి కృషిచేసిన దాతలు, పోషకులు, సభ్యులకు అభినందనలు తెలిపారు. రక్తకేంద్రం, యోగాశిక్షణ, మరణానంతర సేవలు, తలసేమియా డేకేర్‌సెంటర్, విపత్తు నిర్వహణ, తదితర సేవలతో కావలి రెడ్‌క్రాస్‌కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. త్వరలో క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన, నివారణ, చికిత్స కార్యక్రమం ప్రారంభించడం ప్రశంసనీయమన్నారు. అయితే, సామాజిక సమస్యలపై కూడా కమిటి దృష్టి సారించాలన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న చల్లా యానాదుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. వేసవి విపత్తు నిర్వహణ, ఉపశమన చర్యలు, కమిటి సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు రెడ్‌క్రాస్ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

**నూతన కార్యకవర్గం :** రెడ్‌క్రాస్ నూతన కమిటి పాలకమండలి ఉపాధ్యక్షుడుగా డాక్టర్ బెజవాడ రవికుమార్, ఛైర్మన్‌గా డాకారపు రవిప్రకాష్, వైస్ ఛైర్మన్‌గా కె.హరినారపరెడ్డి, కోశాధికారిగా ఆరికట్ల మధుసూధన్‌రావు, సభ్యులుగా న్యాయవాది గొట్టిపాటి మనోరమ, అభయం సేవాసంస్థ నిర్వాహకురాలు యిలింద్ర శ్రీవాణి, డాక్టర్ పి.శ్రీధర్, తలసేమియా భవననిర్మాణదాత ఎ.రమేష్‌రెడ్డి, పోషక సభ్యులు, మోడల్‌స్టోర్స్ ప్రముఖ వస్త్రవ్యాపారనేత మద్దుల నరసింహారావు, రొటేరియన్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త జనిగర్ల మనోహర్, టీమ్ సేవియర్స్ ప్రవీణ్, విపత్తు నిర్వహణ శిక్షకులు బీద లక్ష్మానంద, యస్‌కె.అబ్దుల్ నయ్యూమ్, బెజవాడ ప్రసన్నకుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలోని బాలికల వసతిగృహ సముదాయాన్ని దత్తత తీసుకుని అక్కడి విద్యార్థులకు విద్య, వైద్య, ఇతర కనీస వసతులు సమకూర్చే బాధ్యతను అభయం శ్రీవాణి, గొట్టిపాటి మనోరమలకు అప్పగించారు. యానాదుల స్థితిగతులపై సర్వేచేయడం, ఆధార్‌కార్డులను ఇప్పించే బాధ్యత టీమ్‌సేవియర్స్ ప్రణీత్‌కు అప్పచెప్పారు. వార్డు సచివాలయ సిబ్బందికి విపత్తు నిర్వహణపై శిక్షణనిచ్చే బాధ్యతను బి.లక్ష్మానందకు అప్పగించారు. నూతన కమిటి సేవామార్గంలో పయనిస్తూ అందరి మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యుడు, సేవాతత్పరుడు కలికి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

## నవోదయకు జెమ్స్ స్కూల్ విద్యార్థి



**రాపూరు, మార్చి25ప్రభాతవార్త** రాపూరులోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన డి.దివాకర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన నవోదయ పరిక్షలలో ఉత్తీర్ణుడై నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి తెలిపారు. తమ పాఠశాలలో వరుసగా నాలుగు సంవత్సరాల నుండి నవోదయకు విద్యార్థులు ఎంపికైతున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల కృషి, విద్యార్థి పట్టుదలగా చదవడంగా ఈ విజయాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నవోదయకు ఎంపికైన దివాకర్ రెడ్డిని,పాఠశాల ఉపాధ్యాయులను, పాఠశాల కరస్పాండెంట్ మునీంద్రా రెడ్డిని పలువురు అభినందించారు.

## ఇన్‌ఛార్జీ అధికారులతో ఇబ్బందులు పడుతున్నాం- ప్రజల ఆవేదన




**తోటపల్లిగూడూరు, మార్చి 25, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం తహశీల్దార్ కార్యాలయానికి పర్మినెంట్ తహశీల్దార్‌ను నియమించాలని తోటపల్లిగూడూరు మండల ప్రజలు కోరుకుంటున్నారు. గత ఆరు నెలలుగా తోటపల్లి గూడూరు మండలం తహశీల్దార్‌గా ఇందుకూరు పేట తహశీల్దార్ ఇన్‌ఛార్జీగా ఉన్నారని ఆయన ఈ రెండు మండలాలు చేసుకునే క్రమంలో తోటపల్లిగూడూరులో ఎప్పుడు ఉంటారో ఏమో తెలియక ప్రజలు రోజుల తరబడి వారి సమస్యలను చెప్పుకోలేక వాళ్ళు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. దీర్ఘకాలికంగా మండలంలో చాలా మందికి పలు రకాలైన సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సిన తహశీల్దార్ మాకు అందుబాటులో ఉండే విధంగా పర్మినెంట్ తహశీల్దార్‌ను నియమించాలని తోటపల్లిగూడూరు మండల ప్రజలు కోరుకుంటున్నారు. డిప్యూటీ తహశీల్దార్‌గా ఉన్న ఆయన వద్దకు వెళ్తే కొన్ని సమస్యలే ఆయన పరిష్కరిస్తూ తహశీల్దార్ వస్తారు ఆయన వచ్చినప్పుడు రండి అని చెప్పి పంపుతున్నారని మాకు పర్మినెంట్‌గా ఉండే తహశీల్దార్‌ను నియమించి మా సమస్యలు పరిష్కారానికి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రాపూరు విద్యుత్ లైన్‌మెన్ పాండురంగయ్య మృతి



**రాపూరు, మార్చి25ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో విద్యుత్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న పాండురంగయ్య మంగళవారం మృతి చెందినట్లు సహోద్యోగులు తెలిపారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై నెల్లూరులో చికిత్స పొందుతున్న ఆయనను మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నైలోని ఒక ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు చెప్పారు. ఆయన అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన చెజర్ల మండలంలోని కోలపనాయుడు పల్లిలో బుధవారం జరుగుతాయని వారు తెలిపారు. లైన్ మెన్ మృతి పట్ల స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ కార్తీక్,ఇతర సిబ్బంది సంతాపం తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ ఎండ వేడిమి పరిస్థితుల్లో వచ్చే సన్ స్ట్రోక్ , జ్వరం, జలుబు దగ్గువంటి రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసి ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల వలన పలు రోగాల రోగాలు ప్రజలకు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో ఎండ వేడిమికి సన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని సంబంధించిన మందులు ఆయుర్వేద వైద్యశాలలో ఉచితంగా లభ్యమవుతాయన్నారు. అదేవిధంగా జ్వరం , జలుబుతో పాటు పలు రోగాలకు సంబంధించి ఆయుర్వేదంలో మంచి రోగ నిరోధక శక్తిని పెంచే మందులు ఉన్నాయన్నారు. వాటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ప్రస్తుతం ఆయుర్వేదంలో మొంఇ జబ్బులు సైతం నయం చేసే మందులు ఉన్నాయన్నారు. ఎండ వేడిమికి గానూ ప్రజలు నిమ్మరసం, చక్కెర, సాల్టుతో క్రమం తప్పకుండా తాగాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్లు ఆధ్వనర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లంకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హజరత్ రెడ్డి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి ఫణీంద్ర స్వామి. భక్తులు ఉన్నారు.

## బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక పోషణ



**రాపూరు, మార్చి25ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో బరువు తక్కువ వున్న పిల్లలకు ప్రత్యేక పోషణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ తెలిపారు. మంగళవారం ఆమె రాపూరులోని బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలక క్రమం తప్పకుండా ఎత్తు,బరువులు చూడాలన్నారు. బరువు తక్కువగా వున్న పిల్లలు,మరి బరువు తక్కువ గా వున్న పిల్లలను గుర్తించి వారికి వారి తల్లులు వచ్చి అంగన్‌వాడీ కేంద్రాలలోనే పిల్లలకు పౌష్టికాహారం తినిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా వున్న పిల్లలను పర్యవేక్షిస్తూ వారిని తిరిగి ఆరోగ్యవంతులుగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు షాబీరా,ఆసీఫా, మెహతాజ్,సహాయకులు మమత తదితరులున్నారు.

# అక్రమ తెల్లరాయి స్వాధీనం చేసుకున్న అధికారులు



**సైదాపురం, మార్చి 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని రాగనరామాపురం గ్రామ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన తెల్లరాయిని మైనింగ్ అధికారులు సోమవారం సాయంత్రం స్వాధీనం చేసుకుని స్థానిక వీఆర్వో తిరుపతిరావుకు అప్పగించారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ మైనింగ్ అధికారులు రాగనరామాపురం గ్రామంలో అక్రమంగా తెల్లరాయి ఖనిజాన్ని గుర్తించి తనకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మైనింగ్ అధికారులు మీడియాకు సమాచారం అందించకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే మండలంలో చాలా చోట్ల ప్రభుత్వ భూముల్లో నిల్వ ఉన్న తెల్లరాయి తరలించేందుకు కొంత మంది సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా



**వింజమూరు, మార్చి25, ప్రభాతవార్త :** వింజమూరు పాతూరు చెరువు ప్రాంతంలోని ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న ఫిష్ పాండ్ పనులను జిల్లా తెలుగుదేశం కార్యనిర్వ హక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భరా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలాగే కూలీలకు సరైన వేతనాలు కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కూలీలకు రూ.300లు పొందే విధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రామాలలో కమ్యూనిటీ, వ్యక్తిగత ఆస్తులను కల్పించే దిశగా ఫారం పాండ్స్ అమృత సరోవర్ షిపాండ్స్‌లు ట్రెంచులు సరిహద్దు కందకాలు పనులు చేపట్టడంతో రానున్న వర్షాకాలంలో సమృద్ధిగా నిల్వ ఉంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. కేంద్రంగా పలువురు కూలీలు పని చేసే ప్రాంతం నేల గట్టిగా ఉండడంతో కూలీలు సక్రమంగా పడడం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. అవకాశం ఉన్నంత వరకు పనులు చేయండి, కూలీలు ఆశించిన మేర వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల వాసు నాయుడు, దిద్దిగుంట శ్రీనివాస్‌రెడ్డి, నీలం పెరుమాళ్ళు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## మేకపాటి అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



**వింజమూరు, మార్చి25, ప్రభాతవార్త :** వింజమూరు పాత బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు మేకపాటి అభినవ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. అనంతరం మాశిలామణి హాస్పిటల్, సామా జిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, చిన్ని కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడు, ప్రజాధారణ కలిగిన వ్యక్తిగా అందరి మన్ననలను చూరగొని యువతకు ఆదర్శవంతంగా నిలిచిన యువకెరటం అభినవ్‌రెడ్డి అని వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వైఎస్సార్‌సీపీ యంగ్ డైనమిక్ లీడర్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో యువ నాయకుడు అభినవ్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ మంచి నాయకుడుగా ఎదగాలని, ఆ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి, జీసీఎస్ మాజీ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, ఓ.యానాదయ్య, దాదిబత్తిన అంకిరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, చైతు, సాంబ, మోహన్, శ్రీకాంత్ తదితరులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 2025 నవోదయ ఫలితాలలో ప్రతిభ చూపిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు

**ఉలవపాడు, మార్చి25, ప్రభాతవార్త :** ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు దార్ల దీక్షిత్, పాపనబోయిన బాలమురళీధర్ విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి గాను 10 మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొనగా, ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం నవోదయ పరీక్షలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు శ్రీ సాయి పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.మౌనిక శుభాకాంక్షలు తెలిపారు.

## బిఎమ్ఆర్ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం



**బిట్రగుంట మార్చి 25 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో మంగళవారం రైల్వే ఎఎస్ఎమ్ కుందుర్తి రవి తల్లి నీలవేణి 23 వర్ధంతి సందర్భంగా వ్యాధి గ్రస్తులకు హైవే మీద పేద పజలకు అన్నధానము స్వీట్లు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఎయ్ఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మాట్లాతు రవి గారికి వారి కుటుంబ సభ్యుల కు ఆ దేవుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమం లో ఆదరణ కేంద్ర డైరెక్టర్ కంటే పల్లి భవాని మరియు కుందుర్తి రవి కుటుంబ సభ్యులు బొద్దు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

## లెప్రసీని నివారించవచ్చు



**నెల్లూరు, మార్చి25, ప్రభాతవార్త-వైద్యం** కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధిని నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వంగల సుజాత తెలిపారు. మంగళవారం నగరంలోని సంతపేటలో డీఎంహెచ్ఓ కార్యాలయ ఛాంబర్లో కుష్టి వ్యాధిపై సుజాత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెలలో జరిగిన పురోగతిని తెలుసుకున్నారు.ఈ నెలలో కొత్తగా గుర్తించిన కుష్టి వ్యాధిగ్రస్తులను వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే కాక కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి వారికి తగు విధమైన చికిత్స అందించి అంగవైకల్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగవైకల్యం ఉన్న వారికి ఎస్ ఎస్ఓడీ ద్వారా అంగవైకల్యాన్ని నిర్మూలించాలని అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయాలని సూచించారు. వారికి వ్యాధి ప్రబలకుండా పెప్ మింగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్ ఖాదర్ వలి మాట్లాడుతూ ప్రతి నెల 11వ తేదీన అంగవైకల్యం గల వ్యాధిగ్రస్తులకు పీఓడీ క్యాంపు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించాలని సూచించారు. అవసరమైన వారికి ఎంసీఆర్ చెప్పులు అందించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డిస్టిక్ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, టీహెచ్ వార్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ఫిజియోథెరపిస్టు నరసింహులు, డీపీఎంఓలు డీఎఫ్ఐటీఏఓ సతీష్, మల్లమ్మలు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలి



**ఉదయగిరి, మార్చి25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని బుధవారం జరగనున్న ఉదయగిరి మండల సర్వసభ్య సాధారణ సమావేశానికి మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలువురు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరు కానున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం పునర్నిర్మాణానికి శాసనసభ్యులు చేతులమీదుగా భూమి పూజ శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఒంటి గంట వరకు ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం నందు పాల్గొంటారని అని తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2గంటల నుండి ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గంలోని ప్రజల నుండి గ్రీవెన్స్ స్వీకరణ, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు కలుసుకున్నందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

## రికవరీలు వేగవంతం చేయండి



**ఉదయగిరి, మార్చి25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పొదుపు సంఘాల సభ్యులు నిల్వ ఉన్న బకాయిల రికవరీలు వేగవంతం చేసేలా సీసీలు, వీఓఏలు పని చేయాలని ఉదయగిరి వెలుగు ఏపీఎం మహమ్మద్ ఖాజా రహంతుల్లా తెలిపారు. మంగళవారం ఉదయగిరిలోని శ్రీ శక్తి భవనంలో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ వారీగా పొదుపు సంఘాలపురోగతి వాళ్ళ అంశాలపై సమీక్షిస్తూ మంచి ఫలితాలు సాధించిన వీఓఏలను అభినందించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, అనిల్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత



**ఉదయగిరి, మార్చి25, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని సున్నంవారి చింతల గ్రామంలోని సర్వే నెంబరు 152 ఏ భూమిని వంద ఎకరాల మేత పోరంబోకు భూమిని మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలకు కేటాయించవద్దని గ్రామస్తులు ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాము ఆ భూములను మూగ జీవాల మేతకు వినియోగిస్తున్నామని అన్నారు. ఆ భూమి వ్యవసాయ కళాశాలకు ఇస్తే మా మూగజీవాలు ఎక్కడ తిరగాలని ప్రశ్నించారు. ఈ విధంగా తమ అభిప్రాయ సేకరణ లేకుండానే రెవెన్యూ శాఖ కళాశాలకు ఆ భూమిని ముట్టచెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మార్వో ముందు వాపోయారు. గతంలో ఒక సారి మీకు తెలిపామని చెప్పారు. ఇప్పుడు కూడా మీకు తెలుపుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూలోని గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ



**ఉదయగిరి, మార్చి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని మా స్వగృహం నందు ఉదయగిరి పంచాయతీ మహిళా పారిశుధ్య కార్మికులకు మా తల్లిదండ్రుల పేరు మీద రంజాన్ మాసం సందర్భంగా చీరాలను మంగళవారం పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరమతుల్లా భాష బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర కార్మిక సంఘం విభాగం రాష్ట్ర అడ్వైజర్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు పేర్ల మీద ప్రతి రంజాన్ పండుగకు పంపిణీ చేస్తానని ఆయన అన్నారు.

## ప్రతిభ కనపరచిన శాంతినికేతన్ విద్యార్థులు




**అనంతసాగరం, మార్చి25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు ఎస్.దీపక్‌కుమార్, టి.ఇందులు 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు. వీరు జనవరిలో జరిగిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనపరచి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పాపిశెట్టి నర్సింహులు, కరస్పాండెంట్ గోలి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి , ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## పీఎంఏవై హౌసింగ్ కాలనీలో పర్యటించిన హౌసింగ్ పీడీ



**ఇందుకూరుపేట, మార్చి25, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు పంచాయతీలో పీఎంఏవై హౌసింగ్ కాలనీలో హౌసింగ్ పీడీ టి.వేణుగోపాల్‌రావు, హౌసింగ్ ఏఈ డీవీ సుబ్రహ్మణ్యం విజిట్ చేసి హౌసింగ్ లబ్దిదారులకు ప్రభుత్వం అందజేస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వం అందిస్తున్న అదనపు సహాయం ఎస్సీ/బీసీ రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు గురించి వివరించి లబ్దిదారులకు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, హౌసింగ్ అసిస్టెంట్ మల్లిఖార్జున, డీఈఓ ప్రతాప్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ రఘు, హరీష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నవోదయకు ఇద్దరు ఎంపిక

**వలేటివారిపాలెం మార్చి 25, ప్రభాతవార్త :** మండలంలోని నలదలపూరుకి చెందిన దువ్వూరి స్టీఫెన్, పోలినేనిపాలెంకు చెందిన భూదాల సింధు అను విద్యార్థులు ఈ ఏడాది నవోదయ స్కూలులో 6వ తరగతిలో చేరెందుకు అర్హత సంపాదించారు.వీరు ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతూ కేంద్రప్రభుత్వ రంగ సంస్థ నవోదయ స్కూలు యాజమాన్యం ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు.దీంతో మెరిట్ సాదించడంతో వీరు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు చలంచర్ల రమణమూర్తి తెలిపారు.ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను మెరిట్ సాదించిన విద్యార్దులను ఎంఈవో మల్లికార్జునతోపాటు తల్లిదండ్రులు అభినందించారు.

## కూడళ్లలో సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయండి సార్



**తోటపల్లిగూడూరు, మార్చి 25, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు నుంచి కోడూరు మీదుగా నరుకూరుకి వెళ్లే దారిలో ఒక సిగ్నల్ బోర్డు కూడా లేకపోవడం చాలా బాధాకరం అని వాహనాల్లో వెళ్లే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కోడూరు నుంచి తోటపల్లిగూడూరుకి వెళ్లాలంటే సుమారుగా రోడ్డు పక్కనే నాలుగైదు గ్రామాలు రెండు మూడు పాఠశాలలో ఉన్నాయి. అవి కాక సుమారుగా 10 నుంచి 15 టర్నింగ్‌లు ఉన్నాయి. ఒక టర్నింగ్‌లో కూడా సిగ్నల్ బోర్డు అనేది లేదు. ఆ బోర్డులు లేకపోవడం వల్ల అవతల నుంచి వచ్చే వాహనాలు యువతల నుంచి వెళ్లే వాహనాలు కనిపించక కూడళ్లలో ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వాటిని నివారించాలంటే బోర్డులు తప్పనిసరిగా పెట్టాలని వాహనదారులు వేడుకుంటున్నారు. ఆర్అండ్‌బి అధికారులు పోలీసు అధికారులు సమన్వయం చేసుకొని సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రోడ్డు పక్కనే చేపలగుంటలో రైలు గుంటలు ఉండడం టర్నింగ్‌లో వచ్చే వాహనానికి వెళ్లే వాహనానికి ఎదురు ఎదురు కనిపించక చాలా సార్లు కొన్ని వాహనాలు రొయ్యల గుంటలు చేపల గుంటలోకి వెళ్లి పడిపోయి తీవ్రంగా గాయాలు పాలైన సంఘటనలు ఉన్నాయని ప్రజలు తెలుపుతున్నారు. కనీసం తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు సంబంధిత అధికారులతో మాట్లాడి ముఖ్యమైన టర్నింగ్‌లోనైనా సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయించేందుకు చొరవ తీసుకోవాలని ఈ రోడ్లపై తిరిగేవారికి ప్రమాదాలు జరగకుండా చొరవ తీసుకోవాలని తోటపల్లిగూడూరు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## నవోదయం 2.0 అవగాహన




**బిట్రగుంట మార్చి 25 ప్రభాతవార్త :** బోగోలు మండలతహసీల్దార్ కార్యాలయం లో మంగళవారం నవోద యం టు పాయింట్ ఓ అవగాహన సదస్సు కార్యక్రమం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగినది. ఇందులో తాసిల్దార్ సురేష్ కుమార్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఫారెస్ట్ ఆఫీసర్ సుమన్, బిట్రగుంట ఎస్ ఐ భోజ్య నాయక్ వెలుగు ఏపీఓ నవీన్ గ్రామ పెద్దలు పాల్గొని నాటుసారా తయారు కాకుండా చూడ వలసిన దానిపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైనా నాటుసారా తయారు చేస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ వారికి ముందుగా సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

## దాసరి పల్లెలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ఉదయగిరి, మార్చి15, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జే.అంజయ్య ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఫోక్సో చట్టంపై గ్రామస్తులకు ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు మైనర్ బాలికల పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదపూర్వకంగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు, గ్రామ సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిని జిల్లా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని వినతిపత్రం అందజేత



**ఉదయగిరి, మార్చి25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని బుధవారం జరిగే మండల సర్వసభ్య సమావేశంలో ఉదయగిరి జిల్లా చేయాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ తరుపున కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్ కమిటీ ఉపాధ్యక్షులు గాజులపల్లి రామిరెడ్డి ఉదయగిరి బిట్ వన్ ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి తిరుపతి, సభ్యులు కలిసి ఉదయగిరి మండల పరిషత్ అబివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులు ప్రతిపాదిస్తే ఆమోదిస్తామని, దానిని ప్రభుత్వానికి పంపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి జిల్లా సాధన సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో అభినవరెడ్డి జన్మదిన వేడుకలు



**ఉదయగిరి, మార్చి25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో పెట్రోల్ బంకు సమీపంలో ఉదయగిరి నియోజకవర్గం యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు తింటూ సంబరాలు జరుపుకుంటున్న యువత ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఎంపీటీసీ తిరుపతి, గురవయ్య, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు తప్పవు



**చేజర్ల మార్చి 25 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని కొల్లవనాయుడు పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక స్కూల్‌కి సంబందించి స్థలం గత కొన్ని రోజులు నుండి ఆక్రమణకు గురి కావడంతో గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మంగళవారం తహసిల్దారు బి . మురళీ ,ఎంపిడిఒ విజయలలితతో కలిసి పరిశీలించారు.
గతంలో ప్రభుత్వ ప్రాథమిక స్కూల్‌లో విద్యార్థులు చదువుకునే వారు. నూతనంగా పాఠశాలను నిర్మించడంతో అక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాల స్థలాన్ని గ్రామానికి చెందిన ఒ వ్యక్తి ఆక్రమించారు. ఈవిషయంపై పలు మార్లు గ్రామస్తులు మండల అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన మండల అధికారులు తహసిల్దారు,ఎంపిడివో,ఎంఇఒ మస్తానయ్యలు విచారణ చేసి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని నిర్ధారించారు. పాఠశాలకు సంబందించిన ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఒక మీదట ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అచ్చాల చెంచు నారాయణరెడ్డి, రెవిన్యూ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ



**కావలిరూరల్, మార్చి25 ప్రభాతవార్త :** హ్యాపీసేవాసంస్థ ఆధ్వర్యంలో నిరుపేద బాదుల్లా కుటుంబానికి రైస్‌బ్యాగ్‌తోపాటు నిత్యావసర సరుకులను బివి రత్నమ్మ చారిటబుల్‌ట్రస్ట్ అధ్యక్షులు ఎంవియన్ ప్రసాదరావు దాతృత్వంతో మంగళవారం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా హ్యాపీ సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష మాట్లాడారు. సంవత్సరకాలం నుండి కావలి పట్టణం 23వ వార్డులోని వెంగళరావునగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ బాదుల్లా పక్షవాతంతో మంచానికే పరిమితమై ఏ పనిచేసుకోనందున వారి కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాష చేస్తున్న సామాజిక సేవలు ఎంతో అభినందనీయమని తెలియచేశారు. విశ్రాంత అధ్యాపకులు ప్రసాదరావు వారి సతీమణి రత్నమ్మపేరుమీద ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు, విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహిస్తున్నారని వారికి అభినందనలు తెలియచేశారు. హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాష, ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సంస్థ సలహాదారులు చేవూరు ప్రభయ్య, బివి రత్నమ్మ చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎంవియన్ ప్రసాదరావు, సయ్యద్ నౌషాద్‌అలి, బాదుల్లా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ కార్యక్రమం



**ముత్తుకూరు, మార్చి 25, ప్రభాతవార్త :** మండలంలోని మల్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎ. బాలసుబ్రమణియన్ పర్యవేక్షణలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డా. కె. త్రివేణి, ఆర్. శ్రీ విద్య ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజున ప్రస్తుతం నాలుగవ సంవత్సరం చదువుతున్న 32 మంది విద్యార్థులు గ్రామ నలుమూలల ఉన్న ప్లాస్టిక్ చెత్తను సేకరించి, ర్యాలీ ద్వారా గ్రామస్తులకు ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను గురించి ఇంటి ఇంటికి తిరిగి అవగాహన కల్పింస్తూ పాంప్లెట్‌లను గ్రామస్తులకు అందజేశారు.

## ఇంటి పన్ను వడ్డిలో 50 శాతాం రాయితీ



**బుచ్చి మార్చి 25 ప్రభాతవార్త :** మున్సిపాల్టీలలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కమీషనర్ బాల కృష్ణాతో కలిసి ఆమె విలేఖర్ల సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులను ఈనెల 31 వ తేదిలోపు చెల్లించిన యడల వడ్డీలో 50 శాతం రాయితీ వస్తుందని ఆమె తెలిపారు. 2024-25 ఆర్థిక సంఘంకి సంబందించిన బకాయిలు ఉంటే ప్రజలు వెంటనే చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యదేచ్ఛగా చెత్తను బయట వేస్తే చర్యలు తప్పవు



**కలువాయి మార్చి 25 ప్రభాతవార్త :** వెంబడి ఎక్కడ బడితే అక్కడ చెత్తను బయట వేస్తే వారి పట్ల చర్యలు తప్పవని మండల విస్తరణాధికారి జి.వి రమేష్ బాబు తెలిపారు. జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని కలువా యి చింతలత్మకూరు,దాచూరు, పర్లకొం డల గ్రామల నందు మంగళవారం ఇంటిం టికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అదే విధంగా గ్రామాలలో చెత్తను ప్రతి రోజు మీ ఇంటికి వచ్చే చెత్త బండిలోని క్లాప్ మిత్రులకి అందించాలని ప్రజలను పంచాయితీ సిబ్బంది కోరారు. అదే విధంగా కలువాయి బజారువీధి, బస్టాండ్,వ్యాపార ప్రాంతాలలో ప్రత్యేకించి ప్రచారం నిర్వహిస్తు యదేచ్ఛగా చెత్తను బయట ప్రాంతాలలో వేసే వారిపట్ల అధికార పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి జి.వి రమేష్‌బాబు, కలువాయి పంచాయితీ కార్యదర్శి సుధాకర్, ఆయా గ్రామాల పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## తడిచెత్త,పొడి చెత్త,ఐవిఆర్‌ఎస్ కాల్స్‌పై అవగాహన



**సంగం మార్చి 25 ప్రభాతవార్త :** సంగం మండలం మక్తాపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి సిహెచ్ .అరుణ నేతృత్వంలో తడి చెత్త,పొడి చెత్త,ఐవిఆర్‌ఎస్ కాల్స్‌పై డోర్‌టుడోర్ తిరిగి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని విఒఆర్‌డి ప్రసాద్ పర్యవేక్షిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు తడి చెత్త, పొడిచెత్తపైన అవగాహన కలిగి ఉండా లని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయారాదని ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆయన సూచించారు.

## ఆడ, మగ శిశువుల మధ్య వివక్షతవద్దు



**కావలిరూరల్, మార్చి25 ప్రభాతవార్త :** ఆడపిల్ల మహాలక్ష్మి అని ఆడ, మగ శిశువులమధ్య వివక్షత వద్దని, ఇద్దరిని సమానంగా చూడాలని డాక్టర్ రామ్‌సెంట ర్‌ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతి రెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డిలు తెలియచేశారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం కావలి సంకులవారితోటలోని మూడు అంగన్‌వాడి కేంద్రాలలో జరిగిన కార్యక్రమ ంలో వారు మాట్లాడారు. ఆడ, మగ శిశువులు ఇద్దరిని సమానంగా చూడాలని, ఇద్దరిని చదివించాలని తెలియచేశారు. భ్రూణహత్యలు ఉండరాదని ఆడ, మగశిశువులు జాతిసంపద అని తెలియచేశారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని తెలియ చేశారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయవారు రక్తహీనతలు అధిగమించడానికి ఐరన్‌పాలిక్ సిరప్స్‌ను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణి, పద్మావతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## కావలి పిజి సెంటర్‌నందు వేధింపులపై విచారణ



**కావలిరూరల్, మార్చి25 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని విక్రమసింహపురి యూని వర్సిటి పి.జి సెంటర్‌నందు ఐదుగురితో కూడిన విచారణ కమిటి మంగళవారం కళాశాలకు రావడం జరిగింది. మహిళా ప్రొఫెసర్లను, విద్యార్థినులను అదే కళాశాలకు చెందిన ఓ సహాయ ప్రొఫెసర్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రావడంతో యూనివర్సిటి ఉన్నతాధికారులు స్పందించి విచారణకమిటీతో విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణ ఉదయం నుంచి సాయంత్రం వరకు అత్యంత గోప్యంగా జరిగింది. విచారణ కమిటిసభ్యులు మహిళా ప్రొఫెసర్లను, విద్యార్థినులను విచారించడం జరిగింది. ఈ విచారణలో పలువురు మహిళా ప్రొఫెసర్లు, విద్యార్థినులు విచారణ కమిటీముందు తమ ఆవేదనలను వ్యక్తం చేయడం జరిగింది. సహాయక ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విచారణ కమిటీలో నలుగురు ప్రొఫెసర్లు, ఒక మహిళా న్యాయవాది పాల్గొనడం జరిగింది.

## వంశీ ఆట బొమ్మను కాదు ఆడించే బొమ్మని దటీజ్ వీరి చలపతిరావు



**కొడవలూరు, విడవలూరు మార్చి 25 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత నీకు లేదని నెల్లూరు జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. నార్త్ రాజుపాలెం వి సి ఆర్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రసన్న కుమార్ రెడ్డి ని ముసుకులో నుంచి బయటకు రమ్మంటావాఎక్కడికి రావాలి ఇంటికా, మీకు చెప్పిన వారింటికా చెప్పండి తీసుకువస్తామని తెలియజేశారు. జాబ్ కార్డు, ఎస్సీ కులం పేరుతో కారు, ఎస్సీ లకు ఇచ్చిన భూమిని 14 ఎకరాలు మత్స్యకారులకు అమ్ముకోలేదా? ఏఎంసీ కోసం మంగళగిరి కి వెళ్లి ప్రయత్నాలు చేయలేదా..? ఉగాది కానుకగా ఇవ్వాలని చెప్పుకుంది మీరే కదా? 2012 ఎన్నికలో ప్రసన్న కుమార్ రెడ్డికి పనిచేసేవా, 2014 వైసీపీకి చేసేవా, 2019 టిడిపికి చేశావు, 2024 టిడిపికి చేశావు 2019లో మీ పార్టీ ఓడిపోతే ఇంటిలో నుండి బయటకు రాని పరిస్థితుల్లో ఎంతమంది కాళ్లు పట్టుకున్నారో నాకు తెలుసు. ప్రసన్న కుమార్ రెడ్డి నీడ ఉంటే చాలు మాకు అన్న వ్యక్తివి నీవు కదా. మిమ్మల్ని చేరదీస్తే అధికారం అనుభవించి మీరు చేసిన తప్పులు కవరేజ్ ఉంటాయి అని చూసుకున్నారు. మీ టిడిపి వాళ్లే కుంపాలకుంపాలుగా పంపిస్తున్నారు పత్రాలను,అయ్యా ఆ రోజుల్లో గంప చాటున దాగి ఉన్నాడు పట్టుకోండి అంటున్నారు. క్షేత్రస్థాయిలో వార్డ్ నెంబర్ గా గెలిచావా వంశీ గెలిస్తే ఆ విలువలు ప్రజాక్షేత్రంలో ప్రజల చేత గెలిస్తే విలువలు తెలుస్తాయి ఎవరికైనా, ఎండకి గొడుగు పట్టుకుంటూ దొల్లుడు పుచ్చకాయల దొర్లుకుంటూ పోతున్నావు కదా, అధికారం ఉన్న లేకపోయినా పార్టీ నమ్ముకొని ప్రసన్న కుమార్ రెడ్డి వెంట నడుస్తున్నామని గుర్తు చేశారు. 2006లో జడ్పిటిసి గెలిచాం, నీలాగా రోజుకు ఒక కారు రోజుకొక కండకప్పుకొని మాటలు చెప్పే వాళ్ళం కాదు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడని హెచ్చరించారు. కోవూరు నియోజకవర్గంలో ఇంచార్జి లు బాగానే చేస్తున్నారు అమ్మ, విపిఆర్ గురించి మాట్లాడమని చెప్తున్నారు విపిఆర్ వైసిపి హయాంలో రాజ్యసభ సభ్యులు ఆయన సేవలు మరువలేనివి విద్యా, త్రాగునీరు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, దానం చేసే మనసున్న మంచి వ్యక్తి పి పి ఆర్ ఆయనను ఎవరు మాట్లాడరు. ప్రసన్న కుమార్ రెడ్డి కూడా తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ట్రస్టు తరఫున ఆయన స్థాయికి తగ్గట్టు ట్రై సైకిళ్లు, పేదలకు సహాయం అందించాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు, బుచ్చి మండల కన్వీనర్లు చిమట శేషగిరి, చెర్లో ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ గాలి జ్యోతి, బచ్చు సుప్రియ, ఉదయ భాస్కర్, కొండ శ్రీనివాసులు రెడ్డి, జెడ్డా సాయికుమార్, రంగారెడ్డి, మాణిక్యరావు,తాటిపర్తి భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయితీ కార్యాలయము, రామన్నపాలెం, కొడవలూరు మండలం**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం. 03/2025 తేది.20.03.2025

**టెండరు ప్రకటన**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలము, రామన్నపాలెం గ్రామపంచాయితి కి 2025-2026 సంవత్సరము నకు (తే.01.04.2025ది - తే 31.03.2026 ది వరకు) ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన ప్రకారము సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనువారు తే 29.03.2025 ది న మధ్యాహ్నము 02.00 గంటల వరకు టెండరు డిపాజిట్టు చెల్లించి టెండర్లు ధాఖలు చేయవచ్చును, తే 29.03.2025 ది సాయంత్రము 03.00 గంటలకు టెండరు దార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు ధరవత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును, ఇతర వివరములు కార్యాలయము పనివేళ లయందు అడిగి తెలుసుకొనవచ్చును .

| వ.నెం. | టెండరు వివరములు (తే 01.04.2025 ది నుండి తే 31.03.2026 ది) | ధరావత్తు |
|---|---|---|
| 1 | 2025-2026 సం॥నకు వీధి విద్యుత్ పరికరములు ధఫాల వారిగా సరఫరా చేయుట | 100 |
| 2 | 2025-2026 సం॥నకు pws విడిభాగములు ధఫాల వారిగా సరఫరా చేయుట | 100 |
| 3 | 2025-2026 సం॥నకు పబ్లిక్ హెల్త్ విడిభాగములు ధఫాల వారిగా సరఫరా చేయుట | 100 |
| 4 | 2025-2026 సం॥నకు LF మరియు స్టేషనరీ వస్తువులు ధఫాల వారిగా సరఫరా చేయుట | 100 |
| 5 | 2025-2026 సం॥నకు pws మోటర్లు, పంపుసెట్స్, స్టాటర్లు, మరియు ఇతర రిపేర్లు మరియు వెల్డింగ్ చేయుట (అనుభవము గల మెకానిక్‌ల ద్వారా) | 100 |
| 6 | 2025-2026 సం॥నకు వీధులలో చిమ్మి ప్రోగుచేసిన చెత్త చెత్త చెదారములను, కాలువలలో తీసిన మట్టిని ట్రాక్టరు ద్వారా త్రోలుటకు కూలీలతోటి ట్రాక్టరు బాడుగ) | 100 |
| 7 | 2025-2026 సం॥నకు గ్రామపంచాయితిలో సేవలు చేయించుటకు గాను కాంట్రాక్ట్ లేబరును 3 మందిని సరఫరా చేయుట (స్వీపర్స్ 01, pws ఆపరేటరు 01, ఎలక్ట్రీషియను 01) | 300 |

**గమనిక:** షరతులు వర్తించును,పై టెండర్లు ఆమోదము తెలుపుటకు లేదా రద్దు పరచుటకు గాని తుది నిర్ణయము పంచాయితి వారిది, టెండరు తేది సెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి కార్యాలయము పనివేళ లయందు స్వీకరించబడును. విధి నిర్వహణ లో ఏదేని ప్రమాదములు జరిగిన యెడల పంచాయితి వారు భాద్యులు కారు, ఎటువంటి నష్ట పరిహారము చెల్లించబడదు .

సం/- డి.సురేష్,

పంచాయితీ కార్యదర్శి, రామన్నపాలెం గ్రామపంచాయితీ.

## రెవెన్యూ అధికారిగా బి. శివకృష్ణయ్య బాధ్యతలు స్వీకరణ



**పొదలకూరు, మార్చి 25, ప్రభాతవార్త :** పొదలకూరు ఎమ్మార్వోగా బి. శివ కృష్ణయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక రెవెన్యూ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలం దరికీ అందుబాటులో ఉంటానని, వారి సమస యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో తాను కొంతకాలం సెలవు పెట్టా ల్సి వచ్చిందన్నారు. ఆరోగ్యం కుదుట పడటంతో జాయిన్ అయినట్లు చెప్పారు. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదిం చవచ్చని తెలిపారు. అనంతరం ఎమ్మార్వోను శాలువాలు, పూలమాలలతో సిబ్బంది సత్కరించారు. ఆర్.ఐ నారాయణ, వీఆర్‌ఓలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగు మందులు దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**పొదలకూరు, మార్చి 25, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణం పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, మండల వ్యవసాయాధికారి పొదలకూరు వారు సంయుక్తంగా సదరు షాపు, నందు దాడులు నిర్వహించి ఈ పాస్ మిషన్‌కి, గోడౌన్ నిల్వలలో తేడాను గమనించి 16.530 మెట్రిక్ టన్నులు (344 బస్తాలు) ఎరువులను సీజ్ చేసి 6ఎ కేసును నమోదు చేసారు. ఈ ఎరువుల విలువ 2,92,360 రూపాయిలు చేస్తుందన్నారు. ఈ దాడులలో విజిలెన్సు ఏఓ. పి. వేణుగోపాల్ రావు, విజిలెన్స్ సిఐ నరసింహ రావు, విజిలెన్స్ ఎసిటిఒ కె. విష్ణురావు, మండల వ్యవసాయాధికారి ఎ. వాసు పాల్గొన్నారు.

## అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** స్వచ్ఛంద అదనపు లోడు క్రమబద్ధీకరణ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడులోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు లోడును సరైన విధంగా క్రమబద్ధీకరించేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ స్వచ్ఛంద అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులు తమ అదనపు లోడును 50 శాతం డెవలప్‌మెంట్ చార్జీల రాయితీతో క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. ఇటువంటి మంచి అవకాశం జూన్ 30వ తేది వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్ ఇచ్చిన ఈ ప్రత్యేక అవశాకాన్ని విద్యుత్‌వినియోగదారులు వినియోగించుకుని అదనపు లోడును వెంటనే క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ట్రాన్స్‌కో నిబంధనల ప్రకారం ఈ రాయితీ గృహ వినియోగదారులకు మాత్రమే వర్తింస్తుందన్నారు. స్వచ్ఛందంగా లోడును ప్రకటించి జరిమానాలు , కోతలను నివారించుకోవాలన్నారు. వాస్తవంగా ఒక కిలో వాట్‌కు డెవలప్‌మెంట్ చార్జీలు 1900 ఉంటే ఈ సబ్సిడీ ద్వారా కేవలం 1250 చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీనికి సంబంధించి మరింత సమాచారం కొరకు ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయాన్ని వినియోగదారులు సంప్రదించాలన్నారు.

## పశు బీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రవేశపెట్టిన పశు బీమా పథకాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా అనేక కార్యక్రమాలను పాడి పశువులు, మేకలు, గొర్రెల కోసం ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుతం పాడి రైతులు తమకున్న ఆవులు, గేదెలను భీమా చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల వలన ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఒక పశువుకు సంబంధించి 15 వేలు బీమా గానూ ప్రీమియం 960 రూపాయలకు గానూ ప్రభుత్వం సబ్సిడీ 768 రూపాయలు పోతే రైతు తమ వాటా కింద కేవలం 199 మాత్రమే వేస్తే సరిపోతుందన్నారు. ఒక పశువుకు ఒక సారి భీమా చేస్తే అది మూడు సంవత్సరాల వరకు వర్తిస్తుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దీర్ఘకాలిక రోగులు మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వ్యక్తులు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. కోవూరు మండ లం లేగుంటపాడు గ్రామంలో మంగళవారం వైద్య సేవ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎఫ్ఈసీ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న రోగుల ఇంటికి వెళ్లి వారికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## అలోజెనిక్ బోన్ మారో మార్పిడిలు విజయవంతం



**నెల్లూరు, మార్చి25, ప్రభాతవార్త-వైద్యం :** మహానగరాలలో మాత్రమే అందు బాటులో ఉన్న బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స జిల్లా ప్రజలకు కూడా చేరువ చేసేందుకు 2023 నవంబర్‌లో నెల్లూరు మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూ ట్‌లో ఈ విభగాన్ని స్థాపించి విజయ వంతంగా చికిత్సలు చేశ్తూమని ఆసుపత్రి అంకాలజిస్టు వైద్య నిపుణులు రంగరామం తెలిపారు. మంగళవారం ఈ మేరకు హాస్పిటల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రంగరామన్ మాట్లాడుతూ మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో మొట్టమొదటి సారి ఆటోలోగస్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా విజయవంతంగా రోగికి చికత్స చేసిన విషయాన్ని వెల్లడించారు. మెడికోవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఇప్పటి వరకు ఐదు ఆటోలో గస్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి వారిని డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. అదే కోవలో ఇంకొక రోగికి మొట్టమొదటిసారి ఆలోజెనిక్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా చికిత్స చేసి వ్యాధిని నయం చేశామన్నాడు. ఆటోలోగస్ బీఎంటీ తో పోలిస్తే అలోజెనిక్ బీఎన్‌టీ క్లిష్టమైనదని, ఖర్చుతో కూడుకున్నదన్నారు. జిల్లాకు చెందిన 24 సంవత్సరాలు మహిళకు వేరొక క్యాన్సర్ హాస్పిటల్‌లో, బ్లడ్ క్యాన్సర్ రెలాప్స్‌డ్ ఏ ఎంఎల్ కిట్రీట్‌మెంట్ చేసుకున్న తరువాత, దానిని పూర్తిగా తగ్గించుకోవడానికి మెరుగైన చికిత్స అలోజెనిక్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒకటే అని తెలుసుకొని, చెన్నై, వలెఝ్లూరు దూర ప్రాంతాలకి వెళ్లి, అక్కడ బీఎన్‌టీ చికిత్సకి 20 లక్షలపైగా ఖర్చు అవుతుందని తెలుసుకున్నారు. చికిత్స ఖర్చు భరించలేక బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం నెల్లూరులోని మెడికోవర్ క్యాన్సర్ హాస్పిటల్‌కి రావడం జరిగిందన్నారు. వారికి వైద్య నిపుణులు జబ్బుకి సంబంధించిన పరీక్షలు చేసి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయటం వలన జబ్బు పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉన్నట్లు గుర్తించి వారి కుటుంబ సభ్యులకు వివరించారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ట్రీట్‌మెంట్‌కు దాదాపుగా 10-12 లక్షల వారికి ఖర్చవుతుందని వారికి వివరించారు. అయితే వారి ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకున్న ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్లు, ఈ వైద్య చికిత్సని పూర్తి ఆరోగ్యశ్రీలో చేయుటకు హాస్పిటల్ మేనేజర్‌మెంట్ వారు అంగీకరించడం రోగిని వెంటనే అడ్మిట్ చేసి చికిత్స చేయటం జరిగింది. తనకి హైడోస్ కెమోథెరపీ ట్రీట్‌మెంట్ చేసి ఫిబ్రవరి 5 న స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయటం జరిగింది.ఈ చికిత్స నుంచి కొలుకోవడానికి రెండు వారాలు పట్టింది. మొత్తం 20 ప్యాకెట్లు రక్తం ఎక్కించటం జరిగింది. తన బ్లడ్ రిపోర్ట్సు నెమ్మదిగా మెరుగుపడింది. బ్లడ్ కౌంట్ పూర్తిగా కోలుకుంది. తను పూర్తిగా కోలుకోవటంతో తనని గత వారం డిశ్చార్జ్ చేయటం జరిగింది. జిల్లాన రపజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి యాజమాన్యం చైర్మన్ డాక్టర్ అనిల్ కృష్ణారెడ్డి, డైరక్టర్ హరికృష్ణల సహకారంతో మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో అన్ని విభాగాలతో సంసిద్ధంగా ప్రజల సేవలో ఉండేలా ఏర్పాటు చేశారు. అందువల్లే ఇలాంటి కష్టతరమైన చికిత్సలు ఆరోగ్యశ్రీలో నిరుపేదలకు కూడా వైద్యం కలుగుతుందని అందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. దీంతో నెల్లూరులోని జిల్లాలోని వారితో పాటుచుట్టు పక్కల జిల్లాల వాళ్లకి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ప్రతి బ్లడ్ క్యాన్సర్ పేషెంట్స్ ట్రీట్‌మెంట్‌కి భయపడకుండా మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్‌రెడ్డి, పీఆర్‌ఓ చందు వర్మ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పీఎంపీ కార్యవర్గ సభ్యుడిగా శాఖవరపు




**నెల్లూరు, మార్చి25, ప్రభాతవార్త -వైద్యం :** కమ్యూనిటీ పారామెడికల్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ కోశాధికారి శాఖవరపు వేణుగోపాల్ ది ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(పీఎంపీ) జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మంగళవారం, న్యూ ఢిల్లీ కనాట్ సర్కస్, నైవేద్యం సమావేశ మందిరంలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో నెల్లూరు జిల్లా నుండి శాఖవరపు వేణుగోపాల్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి గంగుమళ్ల రాంబాబును కేంద్ర పీఎంపీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నెల్లూరు జిల్లాలో సుదీర్ఘకాలం జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు రక్తదాన శిబిరాలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, ఎన్నో అవార్డులు, రివార్డులు ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందుకున్న వేణుగోపాల్ జాతీయ స్థాయి నాయకుడిగా ఎంపికవడం కేంద్ర పీఎంపీ అధ్యక్షులు ముఖేష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ కశ్యప్, కోశాధికారి సీఎస్‌రావు హర్షణీయం అని కొనియాడారు.

## రైతు గుర్తింపు సంఖ్యకు సహకరించాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన రైతులు వారికి సంబంధించిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యకు తప్పక నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. ఈ మేరకు మంగళవారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతుకు ఒక గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రార్ పోర్టల్ నమోదు చేసి భూమి గల ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ విశిష్ట సంఖ్య వలన ప్రభుత్వం ద్వారా సబ్సిడీలు వర్తిస్తాయన్నారు. ముఖ్యంగా రైతులు ఈ సంఖ్య కోసం నమోదు చేసుకునేందుకు తమ ఆధార్ నెంబర్‌తో పాటు ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబర్, పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని వారి వారి గ్రామాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 23550 రైతులను ఈ విశిష్ట సంఖ్యకు నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటివరకు 12590 మంది రైతులను ఈ గుర్తింపు సంఖ్యకు నమోదు చేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఈ గుర్తింపు సంఖ్య కార్యక్రమాన్ని ఈ నెలాఖరులోగా నమోదు చేసుకునేలా దృష్టి పెట్టాలన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన లుంబిని విద్యాలయం విద్యార్ధిని



**చేజర్ల మార్చి 25 ప్రభాతవార్త :** 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి నవోదయ విద్యాలయ పరీక్షకు సంబందించి మంగళవారం విడుదలైన ఫలితాల్లో చేజర్లలోని లుంబిని విద్యాలయం విద్యార్థిని ఉడతా మౌనిష 6 వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించింది. సీటు సాధించిన విద్యార్ధినిని విద్యాలయం నిర్వాహకులు బి రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు. తమ విద్యాలయం అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.













## విఎస్‌యూ లో మెరైన్ బయాలజీ అంతర్జాతీయ సదస్సు




**వెంకటాచలం,మార్చి 25,ప్రభాతవార్త:** మెరైన్ బయాలజీ ద్వారా వచ్చే అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ మనీల్ జఖారియా (ఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్ ఇన్ బ్లూ ఎకానమీ, ఎక్స్‌పర్టైజ్ (ఫ్రాన్స్) ఆయన విద్యార్థులకు సూచించారు. విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో మెరైన్ బయాలజీపై విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సముద్రంర వాణా జీవన విదానం రొయ్యలు,చాపలకు అనువైన వాతావరణంపై విద్యార్థులకు వివరించా రు. డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ మెరైన్ బయాలజీ ద్వారా మత్స్యపరిశ్రమ నూతన ఆవిష్కరణలు ద్వారా బ్లూ ఎకనామిక్ అభివృద్ధికి సముద్ర పరిశోధన, ఆధునిక సాంకేతికతలు, స్థిరమైన మత్స్య పరిశ్రమల అభివృద్ధిపై ఆయన విలువైన అభిప్రాయాలను తెలియ జేశారు. ఉపకులపతి అల్లం శ్రీనివాసులు మా ట్లాడుతూ, సముద్ర వ్యవస్థల అభివృద్ధిలో సాంకేతిక ఆవిష్కరణల ప్రాముఖ్యతను వివరించారు. సముద్ర జీవవైవిధ్యం, సముద్ర ఆరోగ్యం, మరియు మత్స్య పరిశ్రమలో నూతన ఆవిష్కరణల ద్వారా "బ్లూ ఎకానమీ" అభివృద్ధికి దోహదం చేసే విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ సునీత, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణా రెడ్డి, ప్రొఫెసర్ హరిబాబు ప్రిన్సిపల్ విద్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో శ్రీ సుబ్రహ్మణ్య విద్యాసంస్థ విజయకేతనం



వింజమూరు, మార్చి25, ప్రభాతవార్త నాణ్యమైన విద్యకు మెరుగైన అవకాశంగా వింజమూరులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సుబ్రహ్మణ్య విద్యాసంస్థ నవోదయ అకాడమీ నిలిచిందని అకాడమీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యరాజు పేర్కొన్నారు. విద్యార్థుల ఆలోచనలకు ప్రతి రూపంగా నేటి ఫలితాలలో మెరుగుగా నిలిచిందన్నారు. మొట్టమొదటిసారిగా నియోజకవర్గంలోని వింజమూరు నందు నవోదయ అకాడమీ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యాబోధన చేసి అత్యధిక సీట్లు సాధించిందన్నారు. గత జనవరి నెల 18వ తేదీన జరిగిన నవోదయ ప్రవేశపరీక్షలలో 36 మంది విద్యార్థులు తన సంస్థలో శిక్షణ పొంది పరీక్షకు హాజరు కాగా వారిలో ఆరు మంది అత్యధిక మార్కులు సాధించి నవోదయ విద్యాలయాల్లో సీట్లు సాధించారన్నారు. సంస్థ విద్యార్థులు డి.రేగాన్ సరోల్, సీహెచ్ మన్వీత్, టి.లోకేష్, కే.దేవిశ్రీ హర్షిని, ఎన్.వెంకట జితేష్, ఏ.నిఖిల్ సీట్లు సాధించి తమ ప్రతిబను నిరూపించుకున్నారు. చిన్నారుల విజయానికి చిహ్నంగా సంస్థ ముందు బాణసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేస్తున్న మా సంస్థ నందు మొట్టమొదటి బ్యాచ్‌గా 6 మంది విద్యార్థులు సీటు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు అవకాశం కలిగే విధంగా శిక్షణ అందజేస్తామని తెలిపారు. అంతే కాకుండా మా సంస్థ నందు ఎంసెట్, సైనిక్ శిక్షణ కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో విశ్వ విద్యార్దుల ప్రభంజనం



కలువాయి మార్చి 25 ప్రభాతవార్త జనవరి నెలలో జరిగిన జవహార్ నవోదయ పరీక్షలు లకు సంబందించి మంగళవారం విడుదలైన ఫలితాలలో స్దానిక విశ్వం పాఠశాలలో ఏడు మంది విద్యార్ధులు ప్రజంజనం సృష్టిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పులివర్తి కౌశిక్ చౌదరి కరస్పాండెంట్ ఎంపిఎన్ ప్రసా ద్,ప్రధానో పాధ్యాయులు సిహెచ్ లక్ష్యయ్య, ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు విద్యార్దులను అభినందించారు.













## శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే



**కావలి, మార్చి25 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్‌కాలని కళ్యాణ మండపంలో పెనుగొండ పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి చేతులమీదుగా జరిగిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని ఆయన తిలకించారు. ఎమ్మెల్యే దగుమాటిని పీఠాధిపతి దుశ్శా లువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. కావలి మండలం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్య, అష్టఐశ్వర్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. న్యాయమూర్తి నేరెళ్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్యకార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ తటవర్తి వాసు, కావలి మండల అద్యక్షులు తటవర్తి రమేష్, బృందావనం హౌసింగ్‌కాలని వ్యవస్థాపక అద్యక్షులుశ్రీరామ్‌మా ల్యాద్రి ,కార్యదర్శి గాదంశెట్టివెంకటేశ్వర్లు (జి.వి), ఉపాద్యక్షుడు రాజారామ ఐయ్య, ఆర్య వైశ్యసంఘంసభ్యులు, పాల్గొన్నారు .




## పేద ప్రజలకు అండగా సామాన్యుడు: దొడ్ల మల్లిఖార్జున



**ఇందుకూరుపేట, మార్చి25, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామం కాకర్ల దిబ్బ నివాసి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరంశెట్టి సీనయ్య(40) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంతి అమ్మ స్ఫూర్తితో ఏర్పాటు చేసిన అమ్మ చారిటబుల్ ట్రస్టు అమ్మ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు కుడితిపాలెం తెలుగుదేశంపార్టీ యువ నాయకులు దొడ్ల మల్లిఖార్జున్ మృతిని కుటుంబానికి రూ.5వేలు మట్టిఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగింది. టీడీపీ గ్రామ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు, ప్రవీణ్, శేషయ్య, వెంకయ్య, రామ్‌మోహన్, సుకుమార్, చిన్ను, ఈరి ప్రవీణ్, గుమ్మడి సుకుమార్, దొడ్ల వెంకయ్య, సూరి వెంకయ్య పాల్గొన్నారు.

## కోడిపందెం స్థావరంపై పోలీసులు దాడులు



**సైదాపురం, మార్చి 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని కట్టుబడిపల్లి గ్రామ సమీపంలో కోడిపందెం నిర్వహిస్తున్న స్థావరంపై సైదాపురం ఎస్సై కాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం దా డులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ కట్టు బడిపల్లి గ్రామ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో వెంటనే సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో నలుగురిని, ఒక పందెం కోడి,మూడు బైకులు, రూ.10,450లు నగదును స్వాధీనం చేసుకు న్నా మని ఎస్సై కాంతికుమార్ తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈదాడుల్లో రైటర్ నరేష్, కానిస్టేబుల్ కమలాకర్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## నవోదయకు ఎంపికైన సింహపురి పాఠశాల విద్యార్థి



**రాపూరు,మార్చి25ప్రభాతవార్త** నవోదయలో 6వ తరగతిలో చేరేందుకు రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లో నూతనంగా ప్రారంబించిన సింహపురి ఇంగ్లీషు మీడియం విద్యార్థి దుగ్గిరెడ్డి సాయి దీక్షిత్ రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాల ప్రారంబించిన తోలి సంవత్సరంలోనే తమ పాఠశాలకు చెందిన విద్యార్థి నవోదయ పరిక్షలలో విజయం సాధించి నవోదయకు ఎంపికైనట్లు తెలిపారు. తమ పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రారంబించిన తోలి సంవత్సరమే నవోదయ ప్రవేశ పరిక్షలు సీటు సాధించిన పాఠశాల యాజమాన్యాన్నిపలువురు అభినందించారు.

## ఉపాధి హామీ పనుల అవినీతిపై పోరాటానికి ప్రజలు సహకరించాలన్న కొప్పాల రఘు



**నెల్లూరు సిటీ, మార్చి 25, ప్రభాతవార్త** మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అవినీతిపై సామాజిక తనిఖీలలో భాగంగా జిల్లా డ్వామా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని కలువాయి మండలం ఒక చిన్న గోపవరం గ్రామంలోనే ఎస్సీ,ఎస్టీ పేర్లపై 162 బోగస్ జాబ్ కార్డులు సృష్టించి, 55లక్షలకు పైగా ఫీల్డ్‌అసిస్టెంట్లు, మండల డెవలప్మెంట్ అధికారులు జిల్లా అధికారుల సహాయంతో భారీ అవినీతి కుంభకోణానికి పాల్పడి ఉపాధి నిధు లను దుర్వినియోగం చేసిన విషయమై మంగళ వారం నెల్లూరు నగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు ఉపాధి హామీ పనుల అవినీతిపై పో రాటానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు పిలుపునిచ్చారు. ఈ మేరకు కొప్పాల రఘు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల ఆర్థిక సంవ త్సరాలకు గాను ఉపాధి హామీ పనుల్లో అధికారులు వారి సిబ్బంది కలిసి గ్రామస్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారి పేర్లపై అగ్రకులాల వారికి జాబ్ కార్డులు కల్పించి, బ్యాంక్ ఖాతాలు ప్రారంభించి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన వా రిపై క్రిమినల్ కేసులుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసులు కూడా నమోదు చేయకపోవడమే కాక రికవరీ పేరుతో సస్పెండ్ చేసి చేతులు దులు పుకో వడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 2023-2024 ఆర్థిక సంవత్స రాలకు గాను ఉపాధిహామీ పనుల్లో సామాజిక తనిఖీలు భాగంగా కలువాయి మండలమే కాదు రాపూర్, సైదాపురం,కావలి, వింజమూరు,ఉదయగిరి, కలిగిరి, కొండాపురం మండలాల పరిధిలో కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. జిల్లాలో సుమారు 2.78 లక్షల జాబ్ కార్డులో ఉండగా 4.38 లక్షల మంది కూలీలు పనులు చేస్తున్నారని ప్రస్తుతం రోజుకు సరాసరి 44 వేల మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నట్లు జిల్లా అధికారులు లెక్కలు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం రోజుకి జిల్లావ్యాప్తంగా లక్ష దినాలు కూలీలు కల్పించాలన్న వారి లెక్కలనే దాటిపోయేలా ఉందని పేర్కొన్నారు. అసలే మండుతున్న ఎండలతో ఉపాధి కూలీల అవస్థలు జాడలేని మెడికల్ కిట్లు, టార్పాలిన్ పట్టలు, మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీలో ఫీల్డ్ అసిస్టెంట్లు అవినీతి చేతివాటం ని బంధనలకు తూట్లు, నేషనల్ రూరల్ ఎంప్లాయి మెంట్ గ్యారెంటీ యాక్ట్ 2005 ప్రకారం 20 మంది కూలీలకు కలిపి ఒక శ్రమశక్తి సంఘాన్ని ఏర్పాటు చేసుకుంటే నాలుగు గడ్డపారలతో పాటు ఒక మెడికల్ కిట్టు ఒక టార్పాలిన్ పట్ట ఇవ్వాలి, అయితే ఇవి ఏమి ఇవ్వకుండానే వారి పనిముట్లుకు బిల్లులు పెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనుల అవకతవకలపై జిల్లాలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి తద్వారా గ్రామ స్థాయి ప్రజలను కలిసి అక్కడ జరిగే ఉపాధి హామీ పనులపై ఆరా తీసి ఆ యొక్క వివ రాలను సేకరించి సంబంధిత అవినీతి అధికారులపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి మరియు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి కేసులు నమోదు చేసే విధంగా కృషి చేస్తామని కొప్పాల రఘు తెలిపారు. హ్యూమన్ రైట్స్ సీఈవో కళ్యాణ్ సుందర్, కుడుముల సుబ్బారావు, శేషం సుదర్శన్, పల్లం వెంకయ్య, ఎస్.కె చాంద్‌భాషా,అంజిల్, పొట్లూరిశ్రీనివా సు లు,అరవ చిట్టి, త్రిబునేష్,వికలాంగులస్టేట్ ప్రెసిడెంట్ వెంకట్రావు, శ్రీపతి దయాకర్, ముప్వా రమేష్, పైడి రవికుమార్, సురేష్, మనోహర్, దిలీప్‌కు మార్, వీరతాటి దాసు, ఆల్తూరి రాజేష్, వి వెం కటేశ్వర్లు,కొండయ్య, చంద్రశేఖర్, ఏ సుజాతమ్మ, విజయమ్మ, జయశ్రీ,లక్ష్మి,రవణమ్మ పాల్గొన్నారు.

## పీ-4 సర్వే పారదర్శకం



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారిని అభివృద్ధి పథంలో పయనింపజేయడమే పీ-4 సర్వే యొక్క ప్రధాన లక్ష్యమని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం లేగుంట పాడు గ్రామ పంచాయతీలో మంగళవారం పీ-4 సర్వేకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అత్యంత వెనుకబడ్డ 20 శాతం కుటుంబాలకు సహాయం చేయడానికి, వారిని ప్రగతి వైపు నడిపించడానికే ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వెనుకబడిన వారిని గుర్తించి వారిలో ఆర్థికాభివృద్ధి మరింత పెంచడమే దీని యొక్క ప్రధానలక్ష్యమన్నారు. గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల గ్రామ సచివాలయ ఉద్యోగులు నిర్వ హించిన ఈ పీ-4 సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించారని, ఈ సర్వేలో ఏమైనా తప్పులు ఉంటే ఈ సర్వేలో వాటిని వివరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సలీమ్, గ్రామస్తులు ఉన్నారు.

## 20 నుండి వరల్డ్ ఓరల్ హెల్త్‌డే




**సీతారామపురం మార్చి 25 ప్ర భాతవార్త** సీతారా మపురం మం డలంలో 20 వ తేది నుండి ఏప్రిల్ 20వ తేది వరకు జరుగు వరల్డ్ ఓరల్ హెల్త్‌డే సం దర్భంగా ప్రాథమిక పాఠ శాలలోని విద్యా ర్దినులకు, విద్యార్థులకు స్దానికి పిహె చ్‌సిలో వైద్యాధికారిణి ఎ.స్వప్న హనీత్ సల్మాలు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దంత సమస్యలు ఉన్నవారిని స్దానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఉదయగిరి ఆరోగ్యకేంద్రానికి రెఫెర్ చేయడం జరిగిందని అన్నారు. పిల్లలకు దంత సమస్యలు రాకుండా,పళ్ళు పుచ్చిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విద్యార్ధులకు హ్యాండ్ వాష్ చేయు విధానం గురించి హ్యాడ్ వాష్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు ,ఎఎన్‌ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## రెండు శాఖలకు ఇన్‌ఛార్జీ అధికారులు

**నెల్లూరు సిటీ, మార్చి 25, ప్రభాతవార్త** జిల్లాలో రెండు శాఖలకు ఇన్‌ఛార్జ్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలాదేవిని, ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులను పూర్తి అదనపు బాధ్యతలతో ఇన్చార్జిలుగా నియమించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సెలవుపై వెళ్లడంతో ఆ స్థానంలో బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిర్మలాదేవిని నియమించిన కలెక్టర్ ఆమె ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న ఎస్‌ఈ కార్పొరేషన్ ఈడీపోస్టులో ఏపిఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు నియమించారు.